షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152



1St Year Happy Work Anniversary.

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN



సంపుటి : 2 సంచిక : 125 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 19 మార్చి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 125 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 19 Marchi 2025 PAGES : 8 PRICE : 5/-


# అమరావతికి ప్రధాని మోదీ

- అమరావతి పున:ప్రారంభం.. ప్రధానికి ఆహ్వానం
- పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని ఆహ్వానించనున్న సీఎం చంద్రబాబు
- రాజధాని పనుల పున:ప్రారంభంపై ప్రధాని నరేంద్ర మోదీ ముందు ఉంచాల్సిన ప్రతిపాదనలపై చర్చ
- ప్రధాని అనుకూల సమయం, అందుబాటులో ఉన్న ముహూర్త సమయాలు తదితర అంశాలపై సీఎం సమావేశం



**అమరావతి**

అసెంబ్లీలోని ఛాంబర్‌లో మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం సమావేశమయ్యారు. రాజధాని పనుల పున:ప్రారంభంపై ప్రధాని నరేంద్ర మోదీ ముందు ఉంచాల్సిన ప్రతిపాదనలపై చర్చిస్తున్నారు. అలాగే ప్రధాని అనుకూల సమయం, అందుబాటులో ఉన్న ముహూర్త సమయాలు తదితర అంశాలపై సీఎం సమావేశమయ్యారు. ప్రధాని కార్యక్రమం కోసం స్థలం ఎంపిక ఇతర అంశాలపైనా సీఎం చర్చిస్తున్నారు. నవనగరాల్లో ఇంకా పనులు ప్రారంభించాల్సినవి ఏంటి, వాటిల్లో ప్రధానితో ఏవి శంకుస్థాపన చేయించాలి అనే అంశాలపై సీఎం నివేదిక తయారు చేయిస్తున్నట్లు తెలుస్తోంది. నేడు, రేపటి ఢిల్లీ పర్యటనలో మోదీని కలిసి రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని - మిగతా3లో



## తెలంగాణ పిటిషన్లపై కేంద్రం, ఏపీ సర్కారుకు

# 'సుప్రీం' నోటీసులు!

- కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.
- కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్
- స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు

# చంద్రబాబు చీప్ పాలిట్రిక్స్ మానుకో



మా కార్పొరేటర్లను బెదిరించాలని చూస్తే సహించేది లేదు
అధికారం శాశ్వతం కాదు. మళ్లీ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది
భవిష్యత్తులో అసలైన రాజకీయం వారికి చూపిస్తాం.
పార్టీ మారమని వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లపై ఒత్తిడి తెస్తున్నారు
ప్రలోభాలతో ముగ్గురు నలుగురు కార్పొరేటర్లను చేర్చుకోవాలని చూస్తున్నారు.

**విశాఖ**

సీఎం చంద్రబాబు చీఫ్ పాలిట్రిక్స్ మానుకోవాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ హితువు పలికారు. రాష్ట్రంలో విశాఖ మున్సిల్ కార్పొరేషన్‌పై కూటమి కుట్ర రాజకీయాలు తెరతీసింది. ఈ తరుణంలో కూటమి కుట్రా రాజకీయాలపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పందించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోసం సీటు - మిగతా3లో



## ఓటర్ ఐడీతో ఆధార్ లింక్

- సీఈసీ, కేంద్ర హోంశాఖ కార్యదర్శి కీలక భేటీ!
- ఇటీవల నకిలీ ఓటర్ కార్డ్ విషయంలో పార్లమెంట్‌తో పాటు బయట గందరగోళం నెలకొన్నది
- ఈ క్రమంలోనే రాజకీయ పార్టీలు ఎన్నికల కమిషన్ చట్టబద్ధతపై ప్రశ్నలు లేవనెత్తాయి.
- దశాబ్దాల నాటి డూప్లికేట్ ఓటరు ఐడీ నెంబర్ల సమస్యను రాబోయే మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ

# మా లక్ష్యమిదే..

- వాట్సప్ గవర్నెన్సుపై లోకేష్
- ప్రస్తుతం 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నాం
- మన మిత్ర పేరిట ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందిస్తున్నాం
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వాయిస్ ద్వారా కూడా సేవలు అందించాలని భావిస్తున్నాం
- ఏఐ ఛాట్ బోట్ ద్వారానూ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందేలా చర్యలు




**అమరావతి**

వాట్సప్ గవర్నెన్స్‌పై ఏపీ శానసనసభలో లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పటేల్ పట్వారీ వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వాన్ని ప్రజల దగ్గరకు తీసుకెళ్లారని.. చంద్రబాబు పౌరసేవలను ఈసేవగా మార్చి ప్రజల వద్దకు పాలన తీసుకెళ్లారని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని పూర్తిగా అర్థం చేసుకున్నామన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి ప్రజలదన్నారు. అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని సంకల్పించుకున్నామని చెప్పారు. మంగళగిరిలో ఓ ఎంపీపీ కుల ధృవీకరణ పత్రం అడిగితే గత ప్రభుత్వ హయాంలో వేధించారని.. అప్పుడే ప్రజలకు అత్యంత సులువుగా - మిగతా3లో

# మోస్ట్ పొల్యూటెడ్ సిటీగా ఢిల్లీ

- జాబితాలో దక్షిణాది నగరాలు..!
- గతేడాది ఇదే సమయంలో 2023-24 శీతాకాలంలో పీఎం2.5 స్థాయి క్యూబిక్ మీటర్‌కు 189 మైక్రోగ్రాములుగా రికార్డయ్యింది
- ఢిల్లీలో గాలి నాణ్యత గతేడాదితో పోలిస్తే కాస్త మెరుగ్గా ఉన్నది
- ముంబయి, బెంగళూరు, కోల్‌కతాలో కాలుష్యం గత సంవత్సరంతో పోలిస్తే తగ్గింది
- సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ నివేదిక



# ప్రాజెక్టులో తొలి ఏడాది యాక్షన్ ప్లాన్

- విజయవాడకు ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ సభ్యులు..
- అమరావతి నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు నిర్దేశించిన కార్యక్రమాల అమలుపై చర్చ
- గత ఏడాది కాలంలో రాజధాని అమరావతిలో చేపట్టిన పనుల పురోగతిపై సీఆర్డీఏ అధికారులు వివరణ
- అమరావతి వాసులు అధికారులకు తమ సమస్యలు చెప్పుకునేందుకు, పరిష్కారం పొందేందుకు ఏర్పాట్లు



ప్రపంచ బ్యాంక్ ఆసియా అభివృద్ధి బ్యాంక్ సభ్యులు మంగళవారం విజయవాడకు తరలివచ్చారు. సీఆర్‌డీఏ అధికారులతో ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ సభ్యులు సమావేశమయ్యారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు నిర్దేశించిన కార్యక్రమాల అమలుపై చర్చ జరిగింది. ప్రాజెక్టులో భాగంగా తొలి ఏడాది యాక్షన్ ప్లాన్ గురించి చర్చ జరిగింది. సీఆర్‌డీఏ కార్యాలయం ఆడిటోరియంలో జరిగిన ఈ సమావేశంలో ఏపీ సీఆర్‌డీఏ అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) అధికారులు కూడా పాల్గొన్నారు ఈ నేపథ్యంలో గత ఏడాది కాలంలో రాజధాని అమరావతిలో చేపట్టిన పనుల పురోగతిపై సీఆర్డీఏ అధికారులు వివరణ ఇచ్చారు. అలాగే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను అమలు చేస్తున్న విధానం గురించి కూడా సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ అధికారులు వివరించారు. అమరావతి ప్రాంతంలో అమలు చేస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, నిర్మాణ కార్యకలాపాలు జరిగే చోట కార్మికుల భద్రతకు అమలు చేస్తున్న కార్యకలాపాల గురించి కూడా తెలియజేశారు. - మిగతా3లో

# మా లక్ష్యమిదే..

-మొదటిపేజీ తరువాయి

సర్టిఫికెట్లు జారీ చేసేలా వాట్సప్ గవర్నెన్సు తెచ్చామన్నారు. విజిబుల్ గవర్నెన్సు ఇన్విజిబుల్ గవర్నమెంట్ అనే అంశాన్ని బలంగా నమ్ముతున్నట్లు తెలిపారు. ఈ పౌరసేవల కోసం మళ్లీ ప్రత్యేకంగా మరో యాప్ కాకుండా అందరూ వినియోగించే వాట్సప్‌నే దీని కోసం వాడుకోవాలని భావించామన్నారు.

**ఈనెలాఖరుకు 300 సేవలు**

ప్రస్తుతం 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నామని అన్నారు. మన మిత్ర పేరిట ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందిస్తున్నామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వాయిస్ ద్వారా కూడా సేవలు అందించాలని భావిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సర్టిఫికెట్లు, ఆస్తి పన్నులను చెల్లించేలా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఉంటాయన్నారు. ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతీ ఆరు నెలలకు ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరగాలనే ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అని స్పష్టం చేశారు. దీనికోసం కొన్ని చట్టాలను కూడా సవరించాలని భావిస్తున్నామన్నారు. క్యూఆర్ కోడ్ సాయంతో ఈ ధృవీకరణ పత్రాలను జారీ చేయబోతున్నామని వెల్లడించారు.

**త్వరలోనే టీటీడీ సేవలు..**

ఏఐ ఛాట్ బోట్ ద్వారానూ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా భాషపై చర్చ జరుగుతోందని.. ఏపీలో చాలా భాషలు మాట్లాడే వ్యక్తులు ఉన్నారన్నారు. వారందరికీ వాట్సప్ గవర్నెన్సు సేవలు ఆయా భాషల్లోనే అందుతాయని తెలిపారు. ప్రస్తుతం 73 దేవాదాయశాఖకు చెందిన సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. త్వరలోనే టీటీడీ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కొత్త కరెంటు కనెక్షన్ కావాలన్నా ఇప్పుడు వాట్సప్ ద్వారా అందుకోవచ్చున్నారు. 19 రెవెన్యూ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు.

**ఫోన్‌కే హాల్‌టికెట్స్..**

ప్రజలు తమ ఇబ్బందులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా దీని ద్వారా నమోదు చేయొచ్చన్నారు. 51 లక్షల లావాదేవీలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఇప్పటి వరకూ జరిగాయని..



విద్యాశాఖ నుంచి హాల్ టికెట్ల జారీ కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల హాల్ టికెట్లు నేరుగా వాళ్ల ఫోన్‌కే వచ్చేస్తున్నాయని.. ఇదో సక్సెస్ స్టోరీ అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల పరీక్షా ఫలితాలు కూడా వాట్సప్ ద్వారా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రభుత్వం నుంచి పౌరులకు అందించిన లావాదేవీలు కోటీ యాభై లక్షల మేర జరిగితే అందులో వాట్సప్ గవర్నెన్సు సేవలే 51 లక్షల వరకూ ఉన్నాయన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం అంతా డేటా లేక్ ద్వారా సమన్వయపరిచి సేవలు అందిస్తున్నామని తెలిపారు.

**పూర్తి భద్రంగా డేటా..**

కేవలం పది సెకన్లలోనే పౌరులకు సేవలు అందించాలన్నది తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. అలాగే పౌరులకు సంబంధించిన సమాచారం కూడా పూర్తి భద్రంగా ఉంటుందన్నారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని తేల్చిచెప్పారు. వ్యక్తిగత డేటాను ఎక్కడా ఎవరితోనూ పంచుకోవటం లేదన్నారు. పూర్తిగా ఎన్‌క్రిప్టెడ్ డేటా మాత్రమే నేరుగా వినియోగదారుకు వెళుతుందన్నారు. ఆధార్ ఎనేబుల్డ్ ఓటీపీ మాత్రమే జారీ అవుతుందన్నారు. ఐటీ చట్టం ప్రకారం వాట్సప్ గవర్నెన్సు ద్వారా జారీ అయ్యే పత్రాలకు పూర్తి చట్టబద్ధత ఉందన్నారు. సాంకేతికత విషయంలో పొరుగు రాష్ట్రాలు కూడా పోటీ పడుతున్నాయని తెలిపారు. వాట్సప్ గవర్నెన్సు సేవలను ఏపీ ప్రారంభించగానే అటు మహారాష్ట్ర కూడా నెల తర్వాత దీన్ని మొదలు పెట్టిందన్నారు. గ్రామవార్డు సచివాలయాలు తీసుకువచ్చాక గత ప్రభుత్వం మీసేవా కేంద్రాల నుంచి కొన్ని సేవలను తొలగించిందన్నారు. ఇప్పుడు వాట్సప్ గవర్నెన్సు వచ్చినంత మాత్రాన మీసేవా కేంద్రాల నుంచి సేవలను తొలగించబోమని స్పష్టం చేశారు. ప్రజలు కావాలనుకుంటే వాట్సప్ గవర్నెన్సు ద్వారా లేదంటే మీసేవా ద్వారా ప్రభుత్వ సేవలు పొందొచ్చన్నారు.

**సీఎం లక్ష్యమిదే..**

క్యూఆర్ కోడ్ ద్వారా ఒక్కసారి ధృవీకరణ పత్రం జారీ అయితే అది శాశ్వతంగా ఇచ్చినట్టే అని వెల్లడించారు. ప్రతీ ఆరు నెలలకూ ఓ సారి ధృవీకరణ పత్రం పొందాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారన్నారు. ధాన్యం సేకరణను కూడా దీంతో అనుసంధానం చేయాలని నిర్ణయించామని చెప్పారు. ప్రభుత్వం అంటే కార్యాలయం కాదని.. అందించే సేవలు గుర్తుకు రావాలన్నారు. ఏది అమలు చేసినా ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ఆయన లక్ష్యానికి అనుగుణంగా పనిచేసి వాట్సప్ గవర్నెన్సు మన మిత్ర సేవలను ప్రజలకు చేరువ చేస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# వైసీపీకి రానున్నదంతా గడ్డుకాలమే

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో వైసీపీకి రానున్న కాలమంతా గడ్డుకాలమే. ఎందుకంటే ఇప్పటికే అనేక విషయాలపై విచారణ ప్రారంభించిన ప్రస్తుత ప్రభుత్వం అన్ని విభాగాల్లో జరిగిన అవినీతిపై లోతైన దర్యాప్తు చేయనుంది. అయితే ఆధారాలను స్పష్టంగా సేకరించిన తర్వాత మాత్రమే కేసులు నమోదు చేయనున్నారు. న్యాయస్థానాల్లో వీగిపోకుండా పకడ్బందీగా అగ్రనేతల మెడ చుట్టూ కేసుల ఉచ్చు బిగుసుకునే ఛాన్స్ ఉంది. గత ప్రభుత్వంలో అనుసరించిన లిక్కర్ అమ్మకాలపైనే ఈ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టింది. లిక్కర్ స్కామ్ లో నిందితులను వరసగా అరెస్ట్ లు చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే ఒక ప్రణాళిక ప్రకారం పోలీసు ఉన్నతాధికారులు విచారణ ప్రారంభించనున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లిక్కర్ అమ్మకాలను ప్రభుత్వమే జరిపింది. నాసిరకం మద్యాన్ని అధిక ధరకు విక్రయించడం, డిజిటల్ పేమెంట్స్ కు అంగీకరించకపోవడం వంటి అంశాలు ఈ విచారణలో కీలకంగా మారనున్నాయి. ప్రయివేటు సిబ్బందిని లిక్కర్ దుకాణాల్లో నియమించి జరిపిన అమ్మకాల ద్వారా వచ్చిన మొత్తం ఎటు వెళ్లిందన్న దానిపై ఇప్పటికే ఆరా తీస్తున్నారు. ఈ కేసులో ప్రధానంగా ఇటీవల మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పేరును



కూడా బయటపెట్టారు. ఆయనలే లిక్కర్ వ్యాపారంలో కీలకంగా వ్యవహరించారని సాయిరెడ్డి ఆరోపించారు. మద్యం కుంభకోణంలో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కీలక పాత్ర పోషించారంటూ సాయిరెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఇప్పుడు ఈ ఫైలు వేగంగా ముందుకు కదులుతుంది. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి గత ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా పనిచేశారు. అతనే ప్రధాన సూత్రధారి అంటూ సాయిరెడ్డి చేసిన కామెంట్స్ కోణంలో అధికారులు ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిసింది. తెర వెనక ఉండి ఆయనే అంతా నడిపించారని, లిక్కర్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఎక్కడకు వెళ్లాయన్నది కసిరెడ్డిని విచారిస్తే ఖచ్చితంగా తెలుస్తుందని పోలీసులు భావిస్తున్నారు. ఇందులో వైసీపీ అగ్రనేతల ప్రమేయం ఉండే అవకాశం ఉందని భావించిన ప్రభుత్వ పెద్దలు కొంత ఆలస్యమయినా పకడ్బందీగా కేసును రూపొందించాలని ఆదేశాలు జరీ చేసినట్లు సమాచారం. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డికి విదేశాల్లోనూ లిక్కర్ షాపులను నడిపిన అనుభవం ఉందని తెలియడంతో ఆయన గత ప్రభుత్వంలో ఈ స్కాంలో కీలకంగా వ్యవహరించారంటున్నారు. నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు అత్యంత దగ్గరని, ఆప్తుడని కూడా గుర్తించారు. ఈ కోణంలోనే దర్యాప్తు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. కసిరెడ్డి రాజవేఖర్ రెడ్డి దొరికితే మొత్తం వ్యవహారం బయటకు వస్తుందని విచారణ చేస్తున్న అధికారులు భావిస్తున్నారు. కసిరెడ్డి కోసం ఇప్పటికే వేట ప్రారంభమయిందని చెబుతున్నారు. ఆయన దొరికిన వెంటనే మద్యం కేసులో కీలక నేతలను కొందరిని అదుపులోకి తీసుకుని విచారణ చేసే అవకాశముందని కూడా అధికార వర్గాల నుంచి అందుతున్న సమాచారాన్ని బట్టి తెలుస్తోంది. డిస్టలరీలు, మద్యం అమ్మకాలు, నాసిరకం మద్యం వంటి అంశాలపై ఇప్పటికే కొంత మేరకు ఆధారాలను సేకరించిన అధికారులు స్పష్టమైన సాక్షాధారాల కోసం ప్రయత్నిస్తున్నారు. అవి లభించినట్లే ఊహించని పరిణామాలు ఏపీలో జరిగే అవకాశముందని చెబుతున్నారు.

# గిద్దలూరులో ఇన్నర్ ఫైట్

**ఒంగోలు :** గిద్దలూరులో ఇంత గొడవ జరుగుతున్నా వైసీపీ పెద్దల మౌనం? ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గం కేంద్రంగా.. గత అసెంబ్లీ ఎన్నికల్లో కుండమార్పిడి రాజకీయాలు చేసింది వైసీపీ అధిష్టానం. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబును మార్కా పురం అభ్యర్థిగా ప్రకటించింది. అక్కడితో ఆగక మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డిని.. గిద్దలూరు కేండేట్ గా ప్రకటించింది. ఆయా అభ్యర్థులకు ఇష్టమున్నా లేకున్నా తాంబూలాలిచ్చేశాం తన్నుకు ఛావండంటూ వదిలేసింది. దీంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోయారు ఆయా వర్గాల వారు. చేసేది లేక.. ఆ ఎన్నికల్లో అలా పోటీ చేశారు కూడా.జగన్ అప్లై చేసిన ఈ కుండమార్పిడి ఫార్ములా.. ఇటు గిద్దలూరు, అటు మార్కాపురం రెండు సెగ్మెంట్లలో వర్కవుట్ కాలేదు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఘోర పరాజయం పాలైంది వైసీపీ. ఓటమి తర్వాత అన్నా రాంబాబు, నాగార్జున రెడ్డి.. తాము పోటీ చేసిన నియోజకవర్గాలకు పూర్తిగా దూరమయ్యారు. ఈ క్రమంలో ఎన్నికల ముగిసి.. 9 నెలలు దాటుతున్నా.. కార్యకర్తల మంచి చెడ్డ.. పట్టించుకునే నాథులే లేకుండా పోయారని సమాచారం. ఈ మధ్య గిద్దలూరు ఆత్మీయ సమావేశంలో కార్యకర్తలు ఇదే విషయంపై భగ్గుమన్నారు కూడా. అంతే కాదు ప్రస్తుత గిద్దలూరు ఇంచార్జిగా ఉన్న నాగార్జున రెడ్డి మాకు వద్దే వద్దంటూ.. నినాదాలు హోరెత్తించారటగిద్దలూరు వైసీపీ ఇంచార్జిగా తిరిగి మాజీ ఎమ్మెల్యే రాంబాబుకే ఇవ్వాలనీ డిమాండ్ చేశారట. లేకుంటే స్థానిక నేతలకు ఈ బాధ్యత అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాయట స్థానిక ఫ్యాను పార్టీ వర్గాలు. నియోజకవర్గంలో లేని, ఉండటానికే ఇష్టపడని.. నేతకు ఈ పోస్టు అప్పగించడంలో అర్థమే లేదని వాపోవడమూ కనిపిస్తోందట. జగన్ అసంబద్ధ నిర్ణయాలతో పార్టీ అడ్రెస్ గల్లంతయ్యే ప్రమాదమూ లేక పోలేదన్న హెచ్చరికలూ అందుతున్నాయట. ఈ దిశగా కొందరు ఓపెన్ గానే మాట్లాడుతున్నట్టు సమాచారం.ఇదిలా ఉంటే నాగార్జున రెడ్డి నిర్వహించిన ఒక సమావేశానికి కొందరు వైసీపీ లీడర్లు హాజరు కాలేదట. నాగార్జున రెడ్డి సైతం వీరిని కావాలనే ఆహ్వానించలేదట. గత ఎన్నికల్లో వైసీపీలోనే ఉంటూ.. టీడీపీ అభ్యర్థి అశోక్ రెడ్డికి వీరు సపోర్ట్ చేశారనీ. అందుకే వీరిని పిలవలేదన్న కామెంట్లు వినిపిస్తున్నాయట. ఎవరికైతే ఆహ్వానాలు అందలేదో.. వారు అధిష్టానానికి ఈ విషయమై ఫిర్యాదు కూడా చేశారట. నాగార్జున రెడ్డి ఒంటెత్తు పోకడల వల్లే వైసీపీ 600 ఓట్ల తేడాతో ఓడిపోవల్సి వచ్చిందని.. తమ కంప్లయింట్ లో వీరు ప్రముఖంగా ప్రస్తావించారట. అందుకే ఆయన్ను తిరిగి మార్కాపురానికి పంపించేయాలని వీరు రాసిన లేఖలు ప్రెజంట్ హాట్ టాపిగ్గా మారాయట.సలే అధికారం లేక ఆపసోపాలు పడుతుంటే.. ఈ గ్రూపు గొడవలేంటని వైసీపీ పెద్దలు తలలు బాదుకుంటున్నారట. ఇటు అన్నా రాంబాబుకు గిద్దలూరులో 15 ఏళ్ల అనుబంధముంది. ఇక గిద్దలూరు నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగానూ గెలిచారు. కాబట్టి.. స్థానిక వైసీపీలోని ఒక వర్గం.. మళ్లీ ఆయనే రావాలని కోరుకుంటున్నారట. తనకు రాజకీయ భవిష్యత్తునిచ్చిన గిద్దలూరులో.. రీ ఎంట్రీ ఇస్తే బాగుంటుందని.. రాంబాబు కూడా అనుకుంటున్నట్టు ఆయన అనుచర వర్గాల సమాచారం. రాంబాబు అయితేనే ఇటు ఆర్థికంగా అటు రాజకీయంగానూ బలమైన నేత గా నిలబడగలరనీ. తమకు అండగానూ ఉండగలరనీ.. వీరు భావించడం వల్లే.. అధిష్టానానికి ఈ దిశగా లేఖలు రాస్తున్నారట.గిద్దలూరు వైసీపీలోని మరో వర్గం మాత్రం.. స్థానిక రెడ్డి నేతలకే ఇంచార్జి బాధ్యతలు అప్పగించాలని కోరుతోందట.

## తెలంగాణ పిటిషన్లపై కేంద్రం, ఏపీ సర్కారుకు 'సుప్రీం' నోటీసులు..!

కృష్ణానది ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. 2021లో కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే, అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ నీటిని వాడుకుంటున్నారని ఏపీ పిటిషన్ వేసింది. తెలంగాణ జారీ చేసిన 34ని జీవోను రద్దు చేయాలని ఏపీ సుప్రీంకోర్టు తలుపుతట్టింది. తెలంగాణ, ఏపీ వేసిన పిటిషన్లను ఒకేసారి కేంద్ర ప్రభుత్వం మంగళవారం విచారించింది. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేసిన వారంలోగా రిజాయిండర్ ఫైల్ చేయాలని కోర్టు ఆదేశించింది.

## ప్రాజెక్టులో తొలి ఏడాది యాక్షన్ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

అలాగే ఈ సమావేశంలో నిధుల మంజూరు కోసం ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ నిర్దేశించిన నిబంధనల అమలుపై కూడా చర్చ జరిగింది.
రాజధాని అమరావతి నిర్మాణంలోనూ, ప్రొక్యూర్మెంట్, టెండరింగ్, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సంక్షేమ కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేస్తున్నట్టు బ్యాంకుల సభ్యులకు సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు వివరించారు. అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా ప్రత్యేక వ్యవస్థ రూపొందించినట్టు తెలిపారు. అమరావతి వాసులు అధికారులకు తమ సమస్యలు చెప్పుకునేందుకు, పరిష్కారం పొందేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. కాగా, సీఆర్‌డీఏ అధికారుల ప్రజెంటేషన్ పట్ల ప్రపంచ బ్యాంకు, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## అమరావతికి ప్రధాని మోదీ

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు ఆహ్వానించనున్నారు. కాగా.. ఇప్పటికే రూ.22 కోట్లకు పైగా అమరావతిలో పనులు చేసేందుకు నిన్న (సోమవారం) కేబినెట్ కూడా ఆమోద ముద్ర వేసింది. అదే విధంగా ప్రధాని చేతుల మీదుగానే అమరావతి పనులు పున:ప్రారంభిస్తామని ఇప్పటికే ఓ కార్యక్రమంలో సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ముహూర్త సమయాన్ని సిద్ధం చేసుకుని ఢిల్లీ వెళ్లాలని సీఎం నిర్ణయించుకున్నారు. అందులో భాగంగానే ఏ సమయం బాగుంటుందనే దానిపైనే ఈ సమావేశంలో ప్రధానంగా చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

**ఢిల్లీ షెడ్యూల్ ఇదే...**

మరోవైపు ముఖ్యమంత్రి ఢిల్లీ షెడ్యూల్ కూడా ఖరారైంది. మంగళవారం సాయంత్రం 4 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి ఢిల్లీ వెళ్లనున్నారు సీఎం. ఈరోజు రాత్రి ఢిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుటుంబంలో జరిగే వివాహ రిసెప్షన్‌కు హాజరవుతారు. రేపు (మార్చి 19) మధ్యాహ్నం గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ గేట్స్‌తో ముఖ్యమంత్రి సమావేశంకానున్నారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందించనుంది. ఈ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం, గేట్స్ ఫౌండేషన్ ఒప్పందాలు చేసుకోనున్నాయి. 19న సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ నుంచి బయలుదేరి అమరావతికి తిరిగి వస్తారు. 20న అసెంబ్లీ సమావేశాల్లో చంద్రబాబు పాల్గొంటారు. 20వ తేదీ రాత్రికి అమరావతి నుంచి తిరుమలకు వెళ్లనున్న సీఎం.. 21న తిరుమలలో కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారి దర్శనం చేసుకుని అనంతరం తిరుగు ప్రయాణం అవుతారు.

## 'చంద్రబాబు చీప్ పాలిట్రిక్స్ మానుకో'

-మొదటిపేజీ తరువాయి

త్యాగం చేసిన మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ పరిస్థితి ఏంటో అందరికీ తెలుసు.. మరి వైఎస్సార్‌సీపీ నుంచి వెళ్లిన కార్పోరేటర్లు, నాయకుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో తెలుసుకోండి. పార్టీ మారమని వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లపై ఒత్తిడి తెస్తున్నారు. ప్రలోభాలతో ముగ్గురు నలుగురు కార్పొరేటర్లను చేర్చుకోవాలని చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం ప్రలోభాలను పక్కన పెట్టి పాలనపై దృష్టి పెట్టాలి. చంద్రబాబు చీఫ్ పాలిట్రిక్స్ చేయడం మానుకోవాలి. వైఎస్ జగన్‌పై కార్పొరేటర్లకు విడదీయరాని అనుబంధం ఉంది. కార్పొరేటర్లకు సముచిత స్థానం పార్టీలో ఉంటుంది. మా కార్పొరేటర్లను బెదిరించాలని చూస్తే సహించేది లేదు. అధికారం శాశ్వతం కాదు. మళ్లీ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. భవిష్యత్తులో అసలైన రాజకీయం వారికి చూపిస్తాం. పవన్ కళ్యాణ్ కోసం సీటు త్యాగం చేసిన వర్మ పరిస్థితి ఏంటో అందరికీ తెలుసు. మరి వైఎస్సార్‌సీపీ నుంచి వెళ్లిన కార్పోరేటర్లు, నాయకుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో తెలుసుకోండి'అని సూచించారు.

# పవన్ డిఫెన్స్‌లో పడిపోయారా

**విజయవాడ :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రం తాను అనుకున్నది సాధించలేకపోతున్నారు. లక్ష్యం కూడా ఎంత దూరంలో ఉందో తెలియదు. ముఖ్యమంత్రి గా పవన్ కళ్యాణ్ ను చూడాలని కాపు సామాజికవర్గం, పవన్ అభిమానులు బలంగా కోరుకున్నారు. కానీ పవన్ కళ్యాణ్ లో అటువంటి ఆలోచన లేకపోవడంపై వారిలోనే చర్చ జరుగుతుంది. తాము అనుకున్నది వేరని, ప్రతి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రులు, మంత్రులు కాపు సామాజికవర్గానికి చెందిన వారుంటారని, ఇక పవన్ కళ్యాణ్ కు మద్దతిచ్చినందుకు ప్రత్యేకంగా సాధించింది ఏముందన్న ప్రశ్న ఆ సామాజికవర్గం నుంచి ఈ మధ్య కాలంలో బలంగా వినిపిస్తుంది. వైసీపీ విమర్శలు చేస్తూ కాలం గడిపేసే రోజులు పోయాయి. ఎందుకంటే జగన్ ఇప్పుడు అధికారంలో లేరు. అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీల అమలుపై కూడా పవన్ కళ్యాణ్ ప్రశ్నించకపోవడంతో పాటు టీడీపీకి బలమైన మద్దతుదారుగా మారడాన్ని కూడా జనసేన కార్యకర్తల నుంచి సామాజికవర్గం నేతలు, అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. తాము ఊహించింది ఒకటి.. జరుగుతున్నదొకటిలా తయారయిందన్న నిరాశ నిస్పృహలు వారిలో కనిపిస్తున్నాయి. అయితే తాము ఏ మాత్రం దాచుకోకుండా తమ అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా కుండబద్దలు కొట్టేస్తున్నారు. పదేళ్ల పాటు చంద్రబాబు ముఖ్యమంత్రిగానే కొనసాగుతారని చేసిన పవన్ కళ్యాణ్ వ్యాఖ్యల దగ్గర నుంచి ఇటువంటి పరిస్థితి తలెత్తింది.ఇక కాపు, బలిజ సంక్షేమ సేన నేత హరిరామ జోగయ్య కూడా పవన్ కళ్యాణ్ ను నేరుగా తప్పుపడుతూ బహిరంగ లేఖను రాస్తున్నారు. ఇది కొంత పవన్ తో పాటు జనసేనకు కూడా ఇబ్బందికరంగా మారింది. రాజధాని నిర్మాణం కోసం వేల కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తున్న ప్రభుత్వం తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ పెదవి విప్పకపోవడంపై జనసేన అధినేత ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకొన్నాయి. రాజధాని నిర్మాణం అనేది దశల వారీగా జరగాలని, అంతే తప్ప నిధులన్నీ అక్కడ వెచ్చించి మిగిలిన ప్రాంతాలకు, సంక్షేమ పథకాలను అందించకుండా ప్రజలను మోసం చేయడం కాదా? అని కాపు నేతలే ప్రశ్నిస్తున్నారు.వరసగా అగ్రనేతలు తప్పని కష్టాలు ఇరకాటంలో పెట్టేదే... ఇది కొంత పవన్ కళ్యాణ్ ను ఇరకాటంలో పెట్టేదే. ఎందుకంటే పవన్ కళ్యాణ్ పై ఎన్నికలకు ముందు వరకూ ఎన్నో హోప్స్ ఉన్నాయి. 2014 నుంచి ఆయన ప్రసంగాలు, ఆవేశపూరిత పంచ్ లు విని ఊగిపోయిన వారు నేడు జరుగుతున్న తీరు చూసి ఉసూరుమంటున్నారు. ఈ విషయం సోషల్ మీడియాలోనే అర్థమవుతుంది. ఎఫెన్స్ లో ఉంటేనే పవన్ కళ్యాణ్ ఇమేజ్ పెరుగుతుంది తప్పించి, డిఫెన్స్ లో ఉంటే ఖచ్చితంగా డ్యామేజీ అవ్వకతప్పదని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మొత్తం మీద పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చిన తర్వాత వేరే లెవెల్లో ఉంటుందని అంచనా వేసిన వారికి నేడు ఆయన నుంచి వస్తున్న స్పందన చూసి డల్ అయినట్లే కనిపిస్తుంది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం

# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్య అందించడమే లక్ష్యంతో పనిచేస్తున్నదని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, విద్యా శాఖాధికారులతో సమావేశమై జీవో 117, డ్రాప్ అవుట్స్, తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జీవో 117ను ఉపసంహరించిన తర్వాత అందుకు ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చేందుకు అవసరమైన ప్రక్రియను పాఠశాల విద్యాశాఖ ప్రారంభించి ఇప్పటికే సన్నాహక మార్గదర్శకాలపై ఉత్తర్వులు కూడా విడుదల చేసిందన్నారు. అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో కూడా సంబంధిత విద్యాశాఖల అధికారులు, పాఠశాలల అభివృద్ధి కమిటీ ప్రతినిధులతో అధ్యయనం చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల అమలు పై పిల్లల తల్లితండ్రులను సంప్రదించి వారికి వివరించి తరువాత వారి అభిప్రాయాలను తెలుసుకునేలా ఎంఈఓలు గ్రామపంచాయతీ స్థాయిలో సమావేశాలను ఏర్పాటు చేయాలన్నారు. ఆ పంచాయతీ పరిధిలో ఉన్న పాఠశాల కమిటీల సమావేశంలో స్కూళ్ల వివరాలను వారికి అర్థమయ్యే విధంగా వివరించి నిర్ణయాలను లిఖితపూర్వకంగా ఆమోదం పొందే విధంగా అందరూ ఎంఈఓ లు చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ అమలు ప్రక్రియలో మండల, క్లస్టర్ కమిటీల ఏర్పాటు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీతో సంప్రదించి, తల్లితండ్రుల అంగీకారంతో ఈ పనులు పూర్తి చేయాలని అన్నారు. (తరువాయి 4లో...)

# 'బంగారు బాల్యా'నికి స్కోచ్ అవార్డు !

## జిల్లా కలెక్టర్‌కు మంత్రి స్వామి అభినందనలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

జిల్లాలో బాల్యవివాహాలను నివారించి బంగారు బాల్యానికి బాటలు వేసేలా అధికార యంత్రాంగం చేపట్టిన చర్యలకు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన స్కోచ్ అవార్డు లభించింది. బాల్య వివాహాలలో రాష్ట్రంలోనే ప్రకాశం జిల్లా మొదటి స్థానంలో ఉండటంతో జిల్లా కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన ఏ తమీమ్ అన్సారియా ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను ఇందులో భాగస్వాములను చేస్తూ 'బంగారు బాల్యం' కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. జిల్లా యంత్రాంగం చేస్తున్న ఈ ప్రయత్నానికి స్కోచ్ అవార్డుకు దక్కింది. ప్రజెంటేషన్, పబ్లిక్ ఒపీనియన్ , నిపుణుల ఓటింగ్ ఇలా.. మొత్తం మూడు రౌండ్లలో జరిగిన ఎంపిక ప్రక్రియలో నెగ్గి అవార్డు సాధించింది. త్వరలోనే న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఈ అవార్డును అందుకోనున్నారు.

**మంత్రి స్వామి అభినందనలు...**

జాతీయస్థాయిలో స్కోచ్ అవార్డు సాధించిన జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు. 'బంగారు బాల్యం' కార్యక్రమంతో జిల్లాలో బాల్యవివాహాలు అరికట్టేందుకు కలెక్టర్ చేసిన కృషి అభినందనీయమన్నారు. ఈ అవార్డు జిల్లాకు గర్వకారణమని, కలెక్టర్ పనితీరును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్టు మంత్రి తెలిపారు.

# నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

### తనకు, తన బిడ్డకు రక్షణ కల్పించాలి

### నిందితులకు వత్తాసుపలుకుతున్న తాలుకా పోలీసులు

### రాజీవ్ గృహకల్ప యుపీహెచ్‌సీలో పనిచేస్తున్న కె సరోజ ఆవేదన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

నిందితులను వెంటనే అరెస్ట్ చేసి తనకు, తన బిడ్డకు రక్షణ కల్పించాలని కోరుతూ రాజీవ్ గృహకల్ప యుపీహెచ్‌సీలో పనిచేస్తున్న కె సరోజ లార్ట్ గ్రేడ్ సర్వీస్ పనిచేస్తున్న మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. ఒంగోలు ఎంసీఏలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను 6-6-2023న లాస్ట్ గ్రేడ్ సర్వీస్ అసిస్టెంట్‌గా జాయిన్ అయిన తాను విధులను సక్రమంగా విధులు నిర్వహిస్తున్నాను. కాగా తాను విధులు నిర్వహిస్తున్న ప్రైమరీ హెల్త్ సెంటర్(యుపీహెచ్‌సీ)లో ల్యాబ్ టెక్నీషియన్ పనిచేస్తున్న కోకిల్లగడ్డ సురేంద్రబాబు, షేక్ మహ్మద్ గౌస్ అన్సారీ (డేటా ఎంట్రీ) అనే వారు తనను మానసికంగా, లైంగికంగా వేధిస్తున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు డీఎంహెచ్‌వో కార్యాలయానికి, జిల్లా పోలీసు యంత్రంగానికి 9 నెలలుగా మొరపెట్టుకున్నా ఫలితం లేదు. వీరి వేధింపులు భరించలేక ఇదే విషయం పై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశాను. స్పందించిన మహిళా కమిషన్ ప్రకాశం జిల్లా ఎస్పీ ని (తరువాయి 4లో...)

### విద్యుత్ వినియోగదారులకు సదవకాశం

### సగం రాయితీ కల్పించిన విద్యుత్ శాఖ

### విద్యుత్‌శాఖ దర్శి ఈఈ పి శ్రీనివాసులు

# లోడు దించుకోండిలా..!

(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, మార్చి 18)

కొన్ని దశాబ్దాల క్రితం విద్యుత్ కనెక్షన్ ఉన్న ఇంటిలో ఎక్కువగా ఒక బల్బు, ఒకటీ అరా ఫ్యాన్ వినియోగంలో ఉండేదని విద్యుత్ శాఖ దర్శి ఈఈ పి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యుత్ పరికరాల వినియోగం పెరిగిపోవడంతో వాడకం ఎక్కువైంది. గతం పది సంవత్సరాలతో పోల్చితే విద్యుత్ వాడకం ఇప్పుడు మూడింతలు పెరిగిందనే చెప్పవచ్చు. దీని వలన నాణ్యమైన విద్యుత్ అందుతున్న దాఖలాలు కనిపించడం లేదు. ఫ్యాన్ల స్థానంలో





ఏసీలు పెరిగిపోయాయి. వేడి నీటికి హీటర్లు, దుస్తులు ఉతికేందుకు వాషింగ్ మెషీన్లు, పిండి రుబ్బడానికి గ్రైండర్లు సర్వసాధారణం అయ్యాయి. మోటారు సైకిళ్లు, కార్లు సైతం విద్యుత్ ద్వారా చార్జింగ్ చేసుకుంటున్నారు.

**లోవోల్టేజీ సమస్యలు దూరం..** ఈ నేపథ్యంలో వినియోగించే విద్యుత్‌ను క్రమబద్ధీకరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ప్రస్తుతం గఅహ విద్యుత్ వినియోగదారులకు అదనపు లోడు క్రమబద్ధీకరణకు సగం రాయితీ కల్పిస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ అధికారులు తెలిపారు. గృహ విద్యుత్ అవసరాలకు కనెక్షన్ ఇచ్చే సమయంలో వాడే లైట్లు, గృహోపకరణాల అవసరాలను అంచనా వేసి కిలోవాట్ల లెక్కన డెవలప్‌మెంట్ చార్జీ, సెక్యూరిటీ డిపాజిట్ కట్టించుకునే వారు. దాని కంటే ఎక్కువే వినియోగదారుల వాడకం పెరిగింది. అధికంగా విద్యుత్ పరికరాలు వాడకం వలన తక్కువ లోడు కోసం ఏర్పాటు చేసిన పరివర్తకాలు తరుచూ ట్రిప్ అయి లోవోల్టేజీ సమస్యలు తలెత్తుతున్నాయి. వినియోగదారులు కూడా తరుచూ ఇబ్బందులు పడుతున్నారు. (తరువాయి 4లో...)

### ప్రకృతి విపత్తుల సమయంలో

# విద్యుత్ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివి

### బీసీ ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ సభలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి





(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 18)

ప్రకృతి విపత్తులు, ఆపత్కాల సమయాల్లో విద్యుత్ శాఖ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సచివాలయంలో ఏపీ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం డైరీ, క్యాలెండర్‌ను మాజీ విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళా వెంకట్రావుతో కలిపి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం ఆవిష్కరించారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో, సంస్థాగతంగా విద్యుత్ శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఏపీ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పోలాకి శ్రీనివాసరావు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సానుకూలంగా స్పందించారు. ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. విజయవాడ బుడమేరు వరదలు, తుఫానుల సమయంలో ప్రాణాలకు తెగించి విధి నిర్వహణలో పాల్గొన్న విద్యుత్ ఉద్యోగుల సేవలు వెలకట్టలేనివని మంత్రి గొట్టిపాటి ప్రశంసించారు. వైసీపీ ప్రభుత్వ తప్పిదాలతో నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను ఉద్యోగుల సహాయంతోనే మరలా గాడిలో పెడుతున్నామని ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు తమ హక్కులను కూడా కోల్పోయారని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత తమ సమస్యలు పరిష్కారం అవుతాయనన్న నమ్మకం ఏర్పడిందని సంఘం నేతలు తెలిపారు. కార్యక్రమంలో బీసీ నేత కేశన శంకరరావు, ఉపాధ్యక్షులు జీ.రాము, సెక్రెటరీ ఫైనాన్స్ ఎస్. వెంకటేశ్వర్లుతో పాటు ఉమ్మడి 13 జిల్లాలకు చెందిన సంఘం నేతలు పాల్గొన్నారు.

### వైవీ సుబ్బారెడ్డి తల్లి

# పార్థివదేహానికి నివాళి

### అర్పించిన మాజీ సీఎం వైఎస్ జగన్

### సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ

### మేదరమెట్లలోని సుబ్బారెడ్డి నివాసానికి వెళ్లిన జగన్

### సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చిన జగన్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ సోమవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఆమె వయసు 85 సంవత్సరాలు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశారు. పిచ్చమ్మ పార్థివదేహానికి వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ నివాళి అర్పించారు. మంగళవారం బాపట్ల జిల్లా మేదరమెట్లలోని సుబ్బారెడ్డి నివాసానికి జగన్ వెళ్లారు. ఈ సందర్భంగా ఆమె భౌతికకాయానికి నివాళి అర్పించి, వైవీ కుటుంబ సభ్యులను జగన్ ఓదార్చారు. ఈ సందర్భంగా జగన్‌తో పాటు ఆయన తల్లి విజయమ్మ కూడా ఉన్నారు. సుబ్బారెడ్డి తల్లి అంత్యక్రియల్లో జగన్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి





# నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి

కేసు నమోదు చేయాలని ఆదేశించారు. దీంతో తాలూకా పోలీసులను జిల్లా ఎస్పీ కేసు కట్టాలని ఆదేశించినప్పటికీ తాలూకా పోలీసులు ఎటువంటి కేసును నమోదు చేయకపోగా నిన్ను లైంగికంగా వేధించారా అని తాలూకా సీఐ నన్ను ప్రశ్నించారన్నారు. నీ దగ్గర సాక్ష్యాధారాలు ఉన్నాయా అని ప్రశ్నలు కురిపించడమే గాక, నా పై దురుసుగా ప్రవర్తించడం జరిగింది. ఈ విషయం పలు పత్రికలలో కూడా ప్రచురించడం జరిగిందన్నారు. అయినప్పటికీ తాలూకా పోలీసుల నుండి ఎటువంటి స్పందన లేకపోవడంతో బాధితురాలు అయిన తాను దిక్కుతోచని పరిస్థితుల్లో న్యాయస్థానానికి ఆశ్రయించడం జరిగిందన్నారు. న్యాయస్థానం వారు నా వాదనలు విని తాలూకా పోలీసులకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించారు. మార్చి 10 2025న ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కాగా ఎఫ్ఐఆర్ నమోదు అయినప్పటి నుండి సదరు నిందితులైన కోక్కలి గడ్డ సురేంద్రబాబు, షేక్ మొహమ్మద్ గౌస్ అన్సారీలు నా కుటుంబంతో పాటు నన్ను చంపడానికి పలు రకాలుగా బెదిరింపులకు, ప్రలోభాలకు గురి చేస్తున్నారు. ఈ కేసులోని సాక్షాలు, సాక్షాధారాలను తారుమారు చేయడానికి నన్ను పలు రకాలుగా బెదిరింపులకు ప్రలోభాలనుకు గురిచేస్తున్నారు. నాకు తీవ్ర మానసిక ఒత్తిడిని కలగజేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఎఫ్ఐఆర్‌లో నమోదు చేసిన సెక్షన్స్ నాన్ బెయిలబుల్, ఏడు సంవత్సరాల పైన జైలు శిక్ష పడే కేసు అయినప్పటికీ నన్ను పలు రకాలుగా తీవ్ర ప్రలోభాలకు గురి చేస్తూ ఇబ్బందులను గురి చేస్తున్నారు. ఈ కేసులో తాలూకా పోలీసులు నిందితులకు వత్తాసు పలుకుతూ ఇప్పటివరకు అరెస్టు చేయకుండా జాప్యం చేస్తున్నారన్నారు. నాయందు నా కుటుంబం యందు దయవుంచి ఒంటరి మహిళల అయిన నేను పడుతున్న మానసిక ఆందోళనను పరిగణలోకి తీసుకొని ఈ కేసులోని సాక్ష్యాలను తారుమారు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, నన్ను పలు రకాలుగా భయాందోళనకు గురి చేస్తూ కేసును వాపసు తీసుకోవాలని, లేకపోతే నన్ను, నా కుమారుడిని చంపుతామని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కేసులోని నిందితులు కొక్కిలిగడ్డ సురేంద్రబాబు, ల్యాబ్ టెక్నీషియన్, షేక్ మొహమ్మద్ గౌస్ అన్సారీ డేటా ఎంట్రీ ఆపరేటర్‌లను తక్షణమే అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచి నాకు రక్షణ కల్పించాలని కోరారు.

# నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఈ ప్రక్రియ అమలు గురించి ఎమ్మెల్యే, స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, మండల విద్యాశాఖాధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోపు ఈ ప్రక్రియ పూర్తి చేసేలా విద్యాశాఖ అధికారులు కృషి చేయాలన్నారు. డ్రాప్ అవుట్ పిల్లలు ఎందుకు డ్రాప్ ఓట్ అవుతున్నారో గుర్తించి వారిని బడిలో చేర్పించేలా విద్యా శాఖాదికారులు తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాదికారి ఏ కిరణ్ కుమార్, జిల్లాలోని మండల విద్యా శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ పటిష్టంగా నిర్వహించాలి

## జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియ జిల్లాలో పటిష్టంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో ఆధార్ కార్డుల నమోదు, నవీకరణ ప్రక్రియపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ కార్డుల నవీకరణ పెండింగ్ ప్రక్రియపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు, వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీ ఎస్ జీఎస్ డబ్ల్యూ, పోస్టల్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రాలన్నీ పని చేయాలన్నారు. కొత్తగా జన్మించిన శిశువుల ఆధార్ ఎన్ రోల్ మెంట్‌కు సంబంధించి బర్త్ రిజిస్ట్రేషన్ బేస్డ్ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ అనే విధానాన్ని అవలంభించాలన్నారు. నవీకరణ ప్రక్రియపై ప్రజలకు తక్షణమే అవగాహన కల్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రి లేదా ఏ ఆసుపత్రిలో శిశు జన్మించినప్పటికీ తక్షణమే ఆ శిశువు ఆధార్ నమోదు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అపార్ ఐడి నమోదులో పెండింగ్ ఉండరాదని ఆదేశించారు. ఆధార్ కార్డుల నవీకరణ ప్రక్రియపై క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ నవీకరణ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, ఐసిడిఎస్ పిడి హేన సుజన, ఉదయ్ సంస్థ ప్రతినిధులు, ఆధార్ జిల్లా కోఆర్డినేటర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# లోడు దించుకోండిలా..!

**రాయితీ ఇలా..** అదనపు లోడు ఒక కిలో వాట్‌కు అసలు ధర రూ.2250 కాగా 50 శాతం సబ్సిడీ పోను రూ.1250 చెల్లించాలి. రెండు కిలో వాట్‌లకు రూ.4450 కాగా రూ.2450 చెల్లించాలి. మూడు కిలోవాట్‌లకు రూ.6650 కాగా రూ.3650 చెల్లించాలి. నాలుగు కిలో వాట్‌లకు రూ.8850 కాగా రూ.4850 చెల్లించాలి. ఐదు కిలో వాట్‌లకు రూ.11050 కాగా రూ. 6050 చెల్లించాలని తెలిపారు.

**సద్వినియోగం చేసుకోవాలి..** విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. లోడు క్రమబద్ధీకరణ చేసుకోవడం మంచిది. అన్ని విధాలుగా వినియోగదారులకు మేలు జరుగుతుంది. జూన్ 30వ తేదీ వరకు అవకాశం ఉంది. తద్వారా లోవోల్టేజీ సమస్య నుంచి విముక్తి పొందొచ్చని ఆయన తెలిపారు.

# వైవీ సుబ్బారెడ్డి తల్లి పార్థివదేహానికి నివాళి




చంద్రశేఖర్, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసులరెడ్డి, ఆదిములపు సురేష్, మాజీ ఎమ్మెల్యేలు అన్నా వెంకట రాంబాబు, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కుందురు నాగార్జునరెడ్డి, ఇతర జిల్లాల మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లాలోని ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.

# పాఠశాలలలో ఆర్థిక విద్యా కోర్సుల అమలు పై మాగుంట ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

దేశం, ఆంధ్రప్రదేశ్, ప్రకాశం జిల్లాలో పాఠశాలలలో ఆర్థిక విద్యా కోర్సులు ప్రవేశం, విద్యార్థులు -ఉపాధ్యాయుల సంఖ్య, శిక్షణా కార్యక్రమాలు, కేటాయించిన, వాడిన నిధులు, తప్పనిసరి ప్రతిపాదనల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యాశాఖ సహాయక మంత్రి జయంత్ చౌదరి సమాధానమిస్తూ దేశంలో అభ్యాసకులకు బహుళ నైపుణ్యం కలిగించుటకు ఆర్థిక విద్యా కోర్సుల ఆవశ్యకతను నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 (ఎన్ఈపీ) గుర్తించిందని, పాఠశాలలలో ఆర్థికశాస్త్రం, వ్యాపార విద్యా కోర్సుల అంశాలు ఉత్తేజకరమైన రీతిలో వివిధ స్థాయిలలో డబ్బు విలువ, బ్యాంకింగ్, భీమా, ఈ కామర్స్, ఈ బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులు, ఆన్ లైన్ లావాదేవీలు, ఆర్థిక నిర్ణయాలు వంటి అంశాలు బోధించబడునని తెలిపారు. సమగ్రశిక్ష పథకం కింద పాఠశాలలలో 9 నుండి 12 తరగతుల విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులకు సంబంధించి ఆర్థిక విషయాలు, బ్యాంకింగ్ ఆర్థిక విషయాలు, భీమా సేవలు గురించి తెలియజేయబడుచున్నాయని తెలిపారు. రాష్ట్రాల పంపిన ప్రతిపాదనలను అనుసరించి నిధులు కేటాయించబడునని తెలిపారు. సమగ్రశిక్ష పథకం క్రింద రాష్ట్రాలకు మొత్తంగా నిధులు ఇవ్వబడునని, తదుపరి జిల్లాలు, బ్లాకులు, ప్రభుత్వ పాఠశాలల వారీగా నిధులు విడుదల చేయబడునని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 2023-24లో రూ.3,873 కోట్లు కేటాయించగా, రూ.2,651 కోట్లు ఖర్చు చేయబడగా, 2024-25 లో రూ.3,557 కోట్లు కేటాయించగా, రూ 1,367 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని కేంద్ర మంత్రి తెలిపారు.



# వివిఎస్ విద్యుల్లతకు ఘనంగా వీడ్కోలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

స్థానిక దామచర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్రం అధ్యాపకురాలిగా డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న వి ఎస్ విద్యుల్లత పదవీ విరమణ (మార్చి 31) సందర్భంగా కళాశాల బృందం ఆమెను ఘనంగా సత్కరించింది. డాక్టర్ డి కళ్యాణి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమం పి యామిని అమ్మాజీ స్వాగతంతో ప్రారంభమైంది. ఈ నెల 20వ తేదీ నుంచి డిప్యుటేషన్‌పై ఈ కళాశాలలో విధులు నిర్వర్తించిన వివిఎస్‌వి విద్యుల్లత ప్రస్తుతం ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల, యర్రగొండపాలెంలో పనిచేస్తున్నారు. ఆమెకు మొత్తం 36 సంవత్సరాల ప్రభుత్వ సేవా అనుభవం ఉంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. కళ్యాణ,, వివిఎస్ విద్యుల్లత కృషిని, సేవలను కొనియాడారు. అనంతరం, స్టాఫ్ క్లబ్ తరపున ఆమెకు ఘన సన్మానం నిర్వహించారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం శాలువా, పుష్పగుచ్ఛంతో సత్కరించింది. ఈ కార్యక్రమంలో డోలా అనంతలక్ష్మి, చెన్నమనేని వెంకటేశ్వర్లు, వి శ్రీలక్ష్మి, డాక్టర్ ఏవి రాజ్యలక్ష్మి, డాక్టర్ పి ఇందిరా, మన్నె శ్రీనివాసులు, డాక్టర్ ఎం మంజుల భారతి, జె ఎన్ సురేష్ కుమార్, తదితర అధ్యాపక బృందం పాల్గొని, అభినందనలు తెలియచేశారు.

# ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడలతో విద్యార్థులు, యువతకు ఎంతో మేలు

## పోటీల్లో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 18)

కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల క్రీడాపోటీలతో రాష్ట్ర మొత్తం విద్యార్థులు, యువతకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. రాష్ట్రం నుంచి ఒలంపిక్స్, జాతీయస్థాయిలో రాణించేలా యువతకు తీర్చిదిద్దడానికి ఇదెంతో ఎంతో మేలు ఉపయోగకరం అవుతుందన్నారు. ప్రజాప్రతినిధులు వారివారి నియోజవర్గాల్లో, స్థానికంగా అన్ని ప్రాంతాల్లో క్రీడల ప్రోత్సాహాని కృషి చేయడానికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ క్రీడలు దోహదం చేస్తాయన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియ వేదికగా మంగళ వారం ప్రారంభమైన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల ఆటల పోటీల్లో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనే యులు పాల్గొన్నారు. సభాపతి అయ్యన్నపాత్రుడు, ఉప సభాపతి రఘురామకృష్ణరాజు, మహిళా మంత్రులతో కలిసి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు జ్యోతి ప్రజ్వలన చేశారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయగీతాన్ని ఆలపించారు. అనంతరం జరిగిన టగ్ ఆఫ్ వార్ లో జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. బృందస్ఫూర్తిని, పోటీతత్వాన్ని ప్రదర్శించారు. తర్వాత మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ పాఠశాలలు, కళాశాలల్లో క్రీడా వ్యాప్తికి ప్రజాప్రతినిధుల క్రీడలు దోహదం చేసే అవకాశం ఉందన్నారు. ప్రాంతాలకు అతీతంగా అందరు కలసికట్టుగా పాల్గొంటున్న ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రజాప్రతినిధుల క్రీడలు ఎప్పట్నుంచో ఉన్న సంప్రదాయమే అయినా మధ్యలో కొంత విరామం వచ్చిందని, తిరిగి ఆ ఆటల్ని పునరుద్ధరించడం మంచి పరిణామంగా పేర్కొన్నారు. ఏటా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే బావుంటుందన్నారు.





# కే అగ్రహారంలో కిమ్స్ వైద్య శిబిరం విజయవంతం





(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 18)

మండలంలోని కే అగ్రహారం గ్రామంలో రామాలయం ఆవరణలో మంగళవారం ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి వివిధ వ్యాధులు సంబంధించి 121 ఓపీలు వచ్చినట్లు వారు తెలిపారు. కంటికి సంబంధించి, ఎముకలు, కీళ్లు, నరములు, సాధారణ వ్యాధుల రోగులకు వివిధ టెస్టులు చేసి అనంతరం వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ రామాంజనేయులు, హైందవి, కిరణ్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ వెంకట నీలాద్రి, సర్పంచ్ చిన్న మస్తాన్, రమణయ్య, గ్రామంలో నాయకులు, రోగులు పాల్గొన్నారు.

# మాదాలవారిపాలెం, ఓబులక్కపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది





(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 18)

మండలంలోని మాదాలవారిపాలెం, ఓబులక్కపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏఓ షేక్ జైనులాబ్దిన్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులతో వ్యవసాయ శాఖలో అమలు అవుతున్న వివిధ పథకాలను వివరించారు. రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య ఇంకా మండలంలో పెండింగ్ ఉంటే రైతులు రైతు సేవా కేంద్రానికి వెళ్లి గుర్తింపు సంఖ్య తీసుకోవాలన్నారు. వ్యక్తిగత వ్యవసాయ పనిముట్లు 50% రాయితీపై ఉన్నాయి అన్నారు. వ్యవసాయ పనిముట్లు కావలసిన రైతులు వారి యొక్క డాక్యుమెంట్లు తీసుకొని గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర దరఖాస్తు చేసుకోవలన్నారు. కందులు మద్దతు ధర బయట రూ.6,500 ఉంది, కొనుగోలు కేంద్రాల్లో కంది మద్దతు ధర రూ.7,550 ఉంది. కావున రైతులు అందరూ మాదాలవారిపాలెం నందు కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. కావున రైతులు అందరూ అక్కడ అమ్ముకోగలరన్నారు. ఈ కార్యక్రమలో మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దీన్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# శ్రీ వేణుతుల కాటంరాజు గంగాభవాని ఆలయ తిరుణాళ్ల ఏర్పాట్లు పై చర్చ

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 18)

ఈ నెల 29వ తేదీన జరగనున్న శ్రీ వేణు తుల కాటంరాజు గంగాభవాని దేవస్థానం గురించి మార్కాపురం బీసీ భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆలయ కమిటీ అధ్యక్షుడు పల్లెబోయిన వెంకట్రావు యాదవ్ అధ్యక్షత వహించగా పలువురు యాదవ సోదరులు పాల్గొని ప్రసంగించారు. సుమారు 30 క్వింటాళ్ల బియ్యంతో వస్తున్న వేలాదిమంది భక్తులకు భోజన వసతిని ఏర్పాటు చేస్తున్నట్లు ఉచిత మినరల్ వాటర్ సౌకర్యాన్ని కూడా దాతలు సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు వెంకటరాజు యాదవ్ తెలిపారు. రంగురంగుల విద్యుత్ దీపాలంకరణలతో పాటు ఆలయాన్ని అలంకరించి ఈసారి నూతనంగా రెండు ఎలక్ట్రికల్ ప్రభావం ద్వారా వస్తున్నటువంటి భక్తులకు ఆనందాన్ని అందజేయాలని కమిటీ తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలు రాజకీయ పక్షాల ప్రతినిధులు ఎలక్ట్రికల్ ప్రభలను ఏర్పాటు చేస్తున్నట్టుగా తమ దృష్టికి వచ్చిందని వారు దయచేసి కమిటీ వారితో సంప్రదించి స్థల సేకరణలో ఇబ్బందులు లేకుండా చూడాలని విన్నవించారు. సుమారు పదేళ్ల క్రితం రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అడక తిరుపాలు యాదవ్ శంకుస్థాపన చేసినటువంటి భోజనశాలను ఇప్పుడున్న కమిటీ తీర్మానం మేరకు సుమారు రూ.25 లక్షలు వేయడంతో ఒక భోజనశాలను నిర్మిస్తున్నట్లు భక్తులందరి సహకారంతోపాటు దాతల యొక్క విశాలమైన సహకారంతో నిర్మాణం జరుగుతున్నట్లు వెంకటరాజు యాదవ్ తెలిపారు. అదే విధంగా కాటంరాజు స్వామి చరిత్రను ఒక్కొక్క పుస్తకము ఎనిమిది వందల పేజీల ప్రకారము రెండు పుస్తకాలను తయారు చేసి ఎన్నోవే ప్రయాసలు గూర్చి కాటంరాజు నడయాడిన అనేక ప్రాంతాలు సందర్శించి ఎంతో ఉన్నతమైన ఆలోచనలతో యాదవ సామాజిక వర్గపు కాటంరాజు యొక్క చరిత్రను వెలికి తీసిన బ్రాహ్మణోత్తముడు ఆచార్య తంగిరాల సుబ్బారావు గారిని ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ వారి రచనల నుండి కొంతమేర సమాచారాన్ని సేకరించి అడగాతిరుపాలు యాదవ్ మరికొంత సమాచారాన్ని సేకరించుకొని వ్యవహారిక భాషలో నాలుగు పుస్తకాలను తయారు చేయడం జరిగిందని, వారి అవసాన దశలో సదరు పుస్తకాలను అచ్చు వేయించడానికి అవకాశం లేకపోవడంతో ఆలయ కమిటీ బాధ్యతలుగా ఉన్నటువంటి పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్ వారు జీవించి ఉండగా సంప్రదించడంతో వారి యొక్క చిరకాల వాంఛను ఇప్పుడున్న కమిటీ వారితో చర్చించి వందలాది పుస్తకాలను ప్రచురణకు ఇవ్వడం జరిగిందని 29వ తేదీ జరగబోయే తిరుణాలలో వచ్చినటువంటి భక్తులకు కాటంరాజు గంగమ్మ తల్లి భక్తిరన్న తదితరుల చరిత్రలు కలిపిన ఒక పుస్తకాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకురా నున్నామని వెంకటరాజు యాదవ్ తెలిపారు. గత 20 రోజులుగా అనేక ప్రయాసలు గూర్చి తమ వ్యక్తిగత పనులన్నీ పక్కనపెట్టి యాదవ సంఘం బాధ్యులైనటు వంటి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కాటమరాజు ఆలయ కమిటీ కోశాధికారి గోసు వెంకట సుబ్బారావు యాదవ్, మార్కాపురం డివిజన్ యాదవ సంఘం ముఖ్యు లు గుమ్మా బాల్నగయ్య యాదవ్, ఆలయ పరిసర ప్రాంతాలన్నిటినీ శు భ్రపరచి భోజనశాల నిర్మాణానికి దాతల నుండి విరాళాలను సేకరిస్తున్నటువంటి సందర్భంగా వారిని అందరూ అభినందించారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి పాముల పోల్ రాజు యాదవ్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్ , మాజీ జడ్పీటీసీ సభ్యులు గుమ్మా గంగరాజు యాదవ్ , కాటమరాజు ఆలయ కమిటీ బాధ్యులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు , యాదవ్ రియల్ ఎస్టేట్ రాష్ట్ర యాదవ కార్యవర్గ సభ్యులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్ , ఆలయ కమిటీ సభ్యులు పల్లెబోయిన గోపాల్ రాజు యాదవ్, బేస్తవారిపేట గాలయ్య యాదవ్, మువ్వా వెంకటేశ్వర్లు యాదవ్, నాగం వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.



# ఓటర్లు అధికంగా ఉన్న పోలింగ్ కేంద్రాల విభజన పై అధికారులు దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 18)

పోలింగ్ కేంద్రాల పరిధిలో 1,200లకు మించి ఓటర్లు ఉండరాదనే నిబంధనలను ఉల్లంఘించారాదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చెప్పారు. 1,200కు పైగా ఓటర్లు ఉంటే మరొక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాల విభజన ప్రక్రియకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 12,91,415 ఓటర్లు ఉన్నారన్నారు. అందులో 6,29,578 మంది పురుష ఓటర్లు ఉండగా, 6,61,756 మంది మహిళ ఓటర్లు ఉన్నారని, మిగిలిన 81 మంది ఇతర ఓటర్లు అన్నారని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 1,510 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. 1,100 ఓటర్లు లోపు అన్న పోలింగ్ కేంద్రాలు 1,270 ఉన్నాయన్నారు. 1,101 ఓటర్లకు మించిన పోలింగ్ కేంద్రాలు జిల్లాలో 250 ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించామన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఒక వెయ్యికి మించి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలన్నింటిని గుర్తించి విభజించడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. అలాగే రెండు కిలోమీటర్లకు మించి పోలింగ్ కేంద్రం ఓటర్లకు దూరంగా ఉండరాదన్నారు. వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ ఎన్నికల అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాల్సి ఉందన్నారు. రాజకీయ పార్టీల నాయకులతో ప్రతినెల నియోజకవర్గం, జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహించాలన్నారు.ఓటర్ల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు తక్షణమే పరిశీలించి, వాటికి పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఓటు హక్కు కొరకు జనవరి నుంచి ఇప్పటివరకు 2,399 దరఖాస్తులు రాగా, 382 పెండింగ్లో ఉన్నాయన్నారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. అధికారులు స్పృహతో పని చేయాలని హెచ్చరించారు. జిల్లాలో 319 మంది ఓటర్లు విదేశాల్లో ఉంటున్నారని చెప్పారు. 2,187 మంది విఐపి ఓటర్లు ఉండగా, దివ్యాంగ ఓటర్లు 14,551 మంది ఉన్నారని చెప్పారు. 4,532 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని వివరించారు. ప్రతి ఓటరుకు ఆధార్ అనుసంధానం చేయాలన్నారు. ఆధార్ అనుసంధానంలో 1.92 లక్షల ఓట్లు పెండింగ్లో ఉన్నాయని చెప్పారు. తక్షణమే పూర్తి చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. బిఎల్ఓలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, బిజెపి నాయకులు రామకృష్ణ, సిపిఎం నాయకులు గంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవికుమార్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ, బి.ఎస్.పి నాయకులు కోటేశ్వరరావు, టిడిపి నాయకులు షేక్ గౌస్ బాషా, వైసిపి నాయకులు ఐ మాల్యాద్రి, జనసేన నాయకులు శివనారాయణ, తదితరులు పాల్గొన్నారు..







# విద్యుత్ రీడర్ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)

ఒంగోలు మండలం రూరల్ ఏరియాలో విద్యుత్ సంస్థలో పనిచేసే విద్యుత్ రీడర్ల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా మంగళవారం విద్యుత్ భవనం వద్ద ధర్నా నిర్వహించి డిఈ హరిబాబుకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా మీటర్ రీడర్స్ ముఖ్యంగా వారి ఉద్యోగ భద్రత అలాగే స్మార్ట్ మీటర్లు వస్తున్న తరుణంలో వారి జీవనోపాధి కోల్పోతుందని, జిల్లాలో నూతనంగా ఏర్పడుతున్న విద్యుత్ సంస్థలలో ఇప్పటికే పని చేసే లీడర్స్ యొక్క విద్యార్హతలను బట్టి ముందు ప్రాధాన్యతగా రీడర్స్ అవకాశం ఇవ్వాలని బ్యాంకుల నుండి జీతాలు ఇవ్వాలని, గతంలోనే ఎస్సీని కలిసి సమస్య చెప్పడం జరిగిందని అయినా పరిష్కారం కాలేదని, కాంట్రాక్టర్లతో అధికారులతో యూనియన్ లీడర్లతో సమావేశం ఏర్పాటు చేసి రీడర్స్ యొక్క న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి శ్రీ రామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యుత్ రీడర్స్ సమస్యలపై కూటమి ప్రభుత్వం సరైన స్పష్టత ఇవ్వటం లేదని ఓపక్క రీ డర్స్ ఉపాధిని దెబ్బతీయం అని చెబుతూనే రైతాంగ విధానాలకి గృహ ఉపయో గాలకి చిన్న తరహా పరిశ్రమలకు ఈపాటికి కొన్ని ప్రాంతాలలో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. ఇదే జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యుత్ రీ డర్స్ ఉపాధి కోల్పోయే అవకాశం ఉందని, ప్రభుత్వం స్మాట్ మీటర్లు బిగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలని. పీస్ రేట్ 3.60 పైసలుఇవ్వాలి గత ప్రభుత్వం లో 3.10 ఇచ్చి 50.పైసలు కాంట్రాక్టర్ దోచుకునే వారని, గతంలో ఈ విషయం పై అధికారులకు చెప్పడం జరిగిందని, కాంట్రాక్టర్లతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తానని విద్యుత్‌శాఖ ఎస్ఈ మాట ఇచ్చారని ఆ మాట నిలబెట్టుకోవాలని పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని లేని పక్షాన రాబోయే రోజుల్లో కలిసి వచ్చే సంఘాలని, రాజకీయ పార్టీలను, ఐక్యం చేసి ఆందోళన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రీడర్స్ యూనియన్ సహాయ కార్యదర్శి సిద్దయ్య, నాగార్జునరెడ్డి, హరి, శ్రీహరి, విజయ్ దత్తు, కొండలు, తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్స్ కోర్సులో పీజీఎన్ఎఫ్ సహకారంతో శిక్షణ









**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, మార్చి 18)**
ప్రపంచాన్ని మార్చి వేసే ఆధునిక సాంకేతికతను పాఠశాల స్థాయి విద్యార్థులకు అందించేందుకు పీజీఎన్ఎఫ్(యుఎస్ఏ) సంస్థ ముందు కొచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల గ్రామాల్లోని పేద విద్యార్థులకు రోబోటిక్స్ కోర్సులో శిక్షణ అందించే ప్రణాళికతో ఎన్ఆర్ఐ పోలిశెట్టి చంద్ర వారి అమ్మాయిలు అనర్న్య, అభిజ్ఞ , వారి టీం ఎఫ్ఆర్‌సీ 2976 స్పర్టబోట్స్ ఇందుకు అవసరమయ్యే లీగో పరికరాలు అందించగా పీజీఎన్ఎఫ్ సంస్థ ల్యాప్‌ట్యాప్‌లు, బల్లలు అందిస్తూ శిక్షణ కార్యక్రమం మెంటార్ జవ్వాది సంకల్ప్ సిద్దార్ధ సహకారంతో నిర్వహిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లోనే మొదటి సారిగా పాఠశాలల్లో విద్యార్థులకు రోబోటిక్ కోర్సులో శిక్షణను పీజీఎన్ఎఫ్(యుఎస్ఏ) సంస్థ ప్రారంభించింది. మొదటగా జెడ్పీహెచ్ఎస్ చెన్నారెడ్డిపల్లిలో ఫిబ్రవరి నెలలో ప్రారంభించారు. అనంతరం ఈ ఆదివారం శివానంద విద్యాలయం, కరవది, ఇంకొల్లు బాలికోన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఒంగోలు దగ్గర కరవది శివానంద విద్యాలయంలో ఈ నెల 16వ తేదీన ఉపాధ్యాయులకు విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ శిక్షణను అందించారు. ఉదయం కార్యక్రమాన్ని పీజీఎన్ఎఫ్ ప్రతినిధులు డాక్టర్ కొర్రపాటి సుధాకర్, మంచికంటి వెంకటేశ్వరరెడ్డి, ఒద్దుల రవిశేఖరరెడ్డి, శివానంద పాఠశాల ప్రారంభకులు సాయిబాబా, ప్రిన్సిపాల్ గీతాలక్ష్మి, మెంటార్ సిద్దార్థలు ప్రారంభించారు. ఇందులో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు నరసింహారావు, షర్మిల, ఫర్జానా కరవది పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. శిక్షణలో రోబోల తయారీ, వాటిని సాఫ్ట్‌వేర్ ద్వారా పనిచేయిస్తూ ఉత్సాహపూరిత వాతావరణంలో మెంటార్ సిద్దార్థ నిర్వహించారు. ఆధునిక సాంకేతికతను మారుమూల పాఠశాలలకు అందిస్తున్న పీజీఎన్ఎఫ్ సంస్థకు అన్ని పాఠశాలల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఈ మొత్తం కార్యక్రమాన్ని అమెరికా నుండి పీజీఎన్ఎఫ్ డైరెక్టర్ శ్రీనివాస్ గుళ్ళపల్లి, మాధవి సిరిగిరి, సుబ్బు రాయని గార్లు పర్యవేక్షిస్తున్నారు. శివానంద విద్యాలయం చూడగానే ఒక చక్కని తోటలో ఎత్తయిన చెట్ల మధ్య ఆహ్లాదకర వాతావరణంలో ఉంది. శిక్షణ సిద్దార్థ గారు ఆద్యంతం ఆసక్తికరంగా ఉత్సాహంగా పిల్లలు ఉపాధ్యాయుల కేరింతల మధ్యన నడిపించారు. ఈ కోర్స్ పిల్లలకు అందించగలమా లేదా అన్న సందేహాలు తొలగిపోయాయి. కేవలం ఇచ్చిన కమాండ్స్ ఆధారంగా మేము తయారు చేసిన రోబో వెనుకకు, ముందుకు కదలడం మమ్మల్ని ఆశ్చర్యానికి ఆనందానికి గురి చేసాయి. సిద్దార్థ చక్కగా అర్థమయ్యేలాగా వివరించారు. మధ్యాహ్నం చెట్ల క్రింద ఏర్పాటు చేసిన లంచ్ వనభోజనాన్ని తలపించింది. తర్వాత శిక్షణలో రోబో తయారు చేయడం, కమాండ్స్ ఒక ఆర్డర్‌లో ఇవ్వడం, వాటి ఆధారంగా రోబో కదలడం మేము, పిల్లలు ఎక్సైట్‌మెంట్‌తో చూసాం. మా విద్యార్థులకు మరింత బాగా శిక్షణ ఇవ్వగలమన్న నమ్మకాన్ని ఈ శిక్షణ మాకు కలిగించింది. ఈ రోజు మా పాఠశాలలో పిల్లలందరిని సమావేశ పరిచి మేము శిక్షణలో తయారు చేసిన రోబోను ప్రదర్శించాము. ఇంత చక్కని శిక్షణను ఏర్పాటు చేసి మొత్తం కార్యక్రమాన్ని అమెరికా నుండి పీజీఎన్ఎఫ్ డైరెక్టర్ శ్రీనివాస్ గుళ్ళపల్లి,మాధవి సిరిగిరి,సుబ్బు రాయని పర్యవేక్షిస్తున్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ప్రారంభం




**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 18)**
మండలంలోని కరేడు పాతాళం వెంకటసుబ్బయ్య శ్రేష్ఠి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను ప్రారంభించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పొన్నూరు శ్రీనివాసులు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ పీఎం శ్రీ పథకంలో భాగంగా పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి, స్వీయ రక్షణ, సేవ గుణం మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో భాగంగా పాఠశాలలో 16 మంది బాలురుతో స్కౌట్స్ యూనిట్‌ను అలాగే 16 మంది బాలికలతో గైడ్స్ యూనిట్‌ను ప్రారంభించారు. స్కౌట్స్ యూనిట్ కెప్టెన్‌గా పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు ఐ. రవిచంద్ర గైడ్స్ యూనిట్ కెప్టెన్‌గా బైలాజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు వి. ప్రసన్న లక్ష్మి వ్యవహరిస్తారన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ సర్టిఫికెట్ పొందిన వారికి విద్యా అవకాశాలలో 0.5% ఉద్యోగ అవకాశాలలో 2% రిజర్వేషన్ సౌకర్యం కలదని, కావున పాఠశాల బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వ్యక్తిగత అభివృద్ధితోపాటు రిజర్వేషన్ సౌకర్యం వినియోగించుకోవాలని తెలియజేశారు. పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ప్రారంభించడం పట్ల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కోటం బాలేశ్వర రావు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సిద్ధినాయునపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు,పెద్దారవీడు, మార్చి 18)**
మండలంలో మండల వ్యవసాయ అధికారిణి కె బుజ్జి బాయి ఆధ్వర్యంలో సిద్ధినాయనపల్లి రైతుసేవా కేంద్రం, రైతు పొలాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం పెద్దారవీడు మండలంలో కంది, శనగ కొనుగోలు కేంద్రం పెట్టడం జరిగింది. కొనుగోలుకి నమోదు కోసం దగ్గర్లో ఉన్న రైతు సేవ కేంద్రంకి వెళ్లి రిజిస్ట్రేషన్ చేపించుకోవాలని వివరించారు. అదేవిధంగా రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి రైతులకు వివరించి ఇంకా గ్రామంలో ఎవరైనా రైతులు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ చేపిచ్చుకోకపోతే వెంటనే చేపించుకోవాలని వివరించారు. ప్రస్తుతం సొంత భూములు ఉన్న రైతులకి ఈ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. త్వరలో అసైన్ భూములకు కూడా రావచ్చని రైతులకి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి కె బుజ్జి బాయి, గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాతో మరింత సమర్ధవంతంగా పోలీస్ విధుల నిర్వహణ

### జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్

### నేరాలను నియంత్రించడానికి, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడానికి, ట్రాఫిక్ నియంత్రణకు డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా


**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)**
ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్, నేరాలు ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాలకు కురిచేడు మండలం, ఆవులమంద గ్రామానికి చెందిన గొట్టిపాటి వెంకటేశ్వర్లు అనే వ్యక్తి మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌కు అత్యాధునిక సాంకేతికత కూడిన డీజెఐ ఏఐఆర్ 2ఎస్ డ్రోన్ కెమెరాను అందచేసినారు. జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను బహుకరించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆ డ్రోన్‌ను త్రిపురాంతకం సర్కిల్ ఇన్స్పెక్టర్ వారికి జిల్లా ఎస్పీ అందజేశారు. జిల్లాలో నేరాలను నియంత్రించే చర్యల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా నేరాలు నియంత్రణ, జూద కార్యకలాపాలు, బహిరంగ మద్యపానం ఎక్కడ జరిగినా డ్రోన్ టెక్నాలజీతో పసిగడతామని, ఆయా ప్రాంతాలపై నిఘా పెట్టేందుకు డ్రోన్లను వినియోగిస్తున్నామని, పోలీసులకు ఒక "డేగ కన్ను" లాగా ఉపయోగపడతాయని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులను కఠినంగా ఎదుర్కొంటామని, ప్రజల సహకారంతో నేర నియంత్రణ మరింత సమర్థంగా నిర్వహించగలమన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించడంలో సాంకేతికత యొక్క పాత్ర చాలా ముఖ్యమైనదని, నేరాల కట్టడికి చర్యలు చేపడుతున్నట్లు, ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో చైన్ స్నాచింగ్స్, ఈవ్ టీజింగు, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి, ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. విజిబుల్ పోలీసింగ్, వివిధ విఐపిల బందోబస్తులలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయులు జరగకుండా డ్రోన్ కెమెరాలను ఉపయోగించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్లలో ట్రాఫిక్ నియంత్రణ, సుదూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టేందుకు డ్రోన్స్ వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం సీఐ జి అస్సన్, ఆవులమంద గ్రామానికి చెందిన గొట్టిపాటి రామయ్య, డి ఏడుకొండలు, కె కాశీవిశ్వనాథ్‌రావు, వి వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.







## పదిలమైన జ్ఞాపకం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల ఫొటో సెషన్ కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 18)**
రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలందరికీ అసెంబ్లీ ఆవరణలో నిర్వహించిన ఫొటో సెషన్ కార్యకమం పదిలమైన జ్ఞాపకంగా నిలిచిపోతుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రగతి ప్రయాణంలో సరికొత్త మైలురాళ్లను ఆవిష్కరిస్తున్న శాసనసభలో భాగస్వామ్యులైన భవిష్యత్‌లకు తరతరాలకు గర్వంగా చెప్పుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా అందరికీ లభించినట్లు అయిందన్నారు. మంగళవారం శాసనసభ ఆవరణలో నిర్వహించిన ఫొటో సెషన్ కార్యక్రమంపై ఈ మేరకు ఆయన స్పందించారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేష్ సహా మొత్తం మంత్రివర్గ సభ్యులతో సహచర శాసన సభ్యులంతా కలసి ఒకటే ఫ్రేమ్‌లో గ్రూప్‌ఫోటోతో రాష్ట్ర అభివృద్ధి టీమ్‌ను ఒకటేసారి ప్రజలందరికీ చూపించినట్లు అయిందన్నారు.

## రుణాలను 100 శాతం రికవరీ చేయాలి

### జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ టి నారాయణ





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 18)**
మండల సమాఖ్య అకౌంటెంట్‌లు తీసుకున్న రుణాలను 100 శాతం రికవరీ చేయాలి అని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ టి నారాయణ కోరారు. స్థానిక టిటిడిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన లీగల్ కోఆర్డినేటర్‌లు, అకౌంటెంట్‌లు సిబ్బందిని మండలాలు వారిగా అన్ని రుణాల పై సమీక్ష నిర్వహించారు. స్త్రీ నిధి, ఉన్నతి, సిఐఎఫ్, జీవనోపాధులు, రుణాలను త్వరితగతిన రికవరీ చేయించి జిల్లాను ముందుంజలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అకౌంటెంట్‌లు, క్లస్టర్ లీగల్ కోఆర్డినేటర్‌లు, జిల్లా లీగల్ కోఆర్డినేటర్ బెజ్జం రమేష్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ చిరుతోటి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పరిశీలిస్తున్న ఎస్ఐ రాజ్‌కుమార్

### పొదిలి సిఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో తిరుణాల బందోబస్తు పరిశీలన





**(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, మార్చి 18)**
కొనకనమెట్ల మండలం వెలుగొండ వెంకటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా ఎటువంటి అసాంఘిక, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తిరుణాళ్ల ప్రదేశాన్ని కొనకనమిట్ల ఎస్ఐ రాజకుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ నెల 21 నుండి 23వ తేదీ వరకు జరిగే తిరుణాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ రాజకుమార్ హెచ్చరించారు. తిరుణాల సందర్భంగా ట్రాఫిక్ విషయంలో పోలీసులకు సహకరించాలిని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో వెలుగొండ వెంకటేశ్వరస్వామి తిరుణాల జరుపుకోవాలని కొనకనమిట్ల, ఇతర మండలాల భక్తులకి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్‌కుమార్‌తో పాటు పోలీసు సిబ్బంది, వెలుగొండ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, ఇతర నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు జరిమానా




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)**
ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు విజిబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీసు వారు చెక్ చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 16 మందిని ఈ నెల 18వ తేదీ మంగళవారం స్పెషల్ జేఎస్‌సీఎం మేజిస్ట్రేట్ వీఎస్ రామారావు వద్ద హాజరు పరిచారు. వారిలో 15 మంది వాహనదారులకు రూ.41,000 జరిమానా విధించారు. ఒక వాహనదారుడైన కోంద్రు మహేష్‌కు రూ.4,000 జరిమానా, 5 రోజులు బెయిలు లేని జైలు శిక్షను విధించారు. ఇందులో భాగంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, వాహనదారులందరూ ఎంవీ యాక్ట్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఒంగోలు ట్రాఫిక్ సిఐ పాండురంగారావు ఈ సందర్భంగా తెలిపారు.

## ఏపీ లెజిస్లేటర్ స్పోర్ట్స్ మీట్ 2025లో పాల్గొన్న కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**(షణ్ముఖ వెలుగు, విజయవాడ, మార్చి 18)**
విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీల్లో సహచర ఎమ్మెల్యే ఎమ్మెల్సీతో కలిసి పలు క్రీడల్లో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# మహిళలకు అండగా శక్తి మొబైల్ యాప్

### శక్తి మొబైల్ యాప్ గురించి విస్తృత అవగాహన కల్పిస్తున్న శక్తి బృందాలు
### కళాశాలలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ముఖ్య కూడళ్లను సందర్శిస్తున్న శక్తి బృందాలు
### జిల్లా ఎస్పీ తుషార్ డూడి






**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 18)**
మహిళలకు అండగా "శక్తి మొబైల్ యాప్" ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన శక్తి బృందాలు మంగళవారం రైల్వే స్టేషన్‌లు, బస్టాండ్‌లు, ఇతర ముఖ్యమైన కూడళ్లను, ప్రదేశాలను సందర్శిస్తూ మహిళలకు "శక్తి మొబైల్ యాప్" యొక్క ప్రాముఖ్యత దాని ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళల మొబైల్ ఫోన్ లలో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా అండగా మీతో పోలీస్ ఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్‌ను ప్రెస్ చేస్తే క్షణాల్లో పోలీసు బృందాలు వారు వున్న ప్రాంతానికి చేరుకొని, రక్షణగా ఉంటాయన్నారు. శక్తి మొబైల్ యాప్‌లో అనేక సేవలు నిక్షిప్తమై ఉన్నాయన్నారు. దీని ద్వారా నైట్ షెల్టర్ల వివరాలను, ఫ్యామిలి కౌన్సిలింగు, సేఫ్ ట్రావెల్, సమీపంలోని పోలీసు స్టేషన్ ల ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్ సేవలను పొందవచ్చునన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ ను ఆన్ చేసుకొంటే, వారు సురక్షితంగా గమ్య స్థానంకు చేరుకొనే వరకు వారి ప్రయాణంపై పోలీసు శాఖ నిఘా పెడుతుందన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే తక్షణ రక్షణ కోసం యాప్‌లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే పోలీస్ బృందాలు వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోన్‌లలో తప్పనిసరిగా శక్తి యాప్‌ను నిక్షిప్తం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. శక్తి బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను, బస్టాండులు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలకు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం 5 శక్తి బృందాలు ఉన్నాయన్నారు. ప్రతి బృందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తున్నారన్నారు. మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, యాప్ పనితీరు పట్ల మహిళలకు అవగాహన కల్పిస్తాయని ఎస్పి తెలిపారు.





# మార్కెట్లోకి అశోక్ లైలాండ్ సాతీ ట్రాలీ వాహనం

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)**
మార్కెట్లోకి అశోక్ లైలాండ్ సాతీ ట్రాలి వాహనం వచ్చింది. ఒంగోలులోని అరుణ ట్రాక్స్ షోరూంలో నూతన ట్రాలీ వాహనాన్ని అతిథులు ఆవిష్కరించారు. షోరూం యజమాని రావెళ్ళ ప్రతాప్, ఏరియా మేనేజర్ ప్రవీణ్, టెంటల్ మేనేజర్ ఇర్షాద్, సేల్స్ మేనేజర్ కె.అనీల్లు పాల్గొన్నారు. సాతీ వాహన విశిష్టతలను తెలియజేశారు. ఇంజన్-1.5 లీటర్, 3 సిలండర్, 1478సిసి, హార్స్ పవర్ - 45 హెచ్‌పి, టార్క్ - 110, పేలోడ్ - 1120 కేజీ, ట్రక్ సైజ్ 8.2 అడుగుల పొడవు, 5.3 అడుగులు వెడల్పు, మైలేజ్ - 18 కి.మీ వస్తున్నట్లు తెలిపారు. కొనుగోలుదారులు తప్పక మా షోరూంను సందర్శించి వాహనాలను కొనుగోలు చేయాలని కోరారు.






# డ్రైనేజీల పూడికతీత పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 18)**
బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డుల నందు సోమవారం ఉదయం నుంచి మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి పర్యటించారు. పారిశుద్ధ్యం మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలను గురించి శానిటరీ ఇన్స్పెక్టర్లతో చర్చించారు. వార్డుల నందు డ్రైనేజీల పూడికతీత పనులకు ప్రత్యేకంగా నియమించిన సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. రైలుపేట,దైతావారి వీధి, పిల్లలమర్రి వారి వీధి నందు డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. రాజీవ్ గాంధీ కాలనీ నందు వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్సలయమును పరిశీలించారు. వీధి కుక్కల స్టెరిలైజేషన్‌కు సంబంధించి స్నే యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారికి కొన్ని సూచనలు చేసారు. అనంతరం జమ్ములపాలెం రోడ్ లోని మునిసిపల్ డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన ఆయన బయోమైనింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. వారి వెంట మున్సిపల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసరావు, పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.











# ప్రతి ఒక్కరికి చేరువయ్యేలా శక్తి యాప్ రిజిస్ట్రేషన్

## అవగాహన కల్పిస్తున్న ప్రకాశం జిల్లా పోలీసులు

## ఫిర్యాదుల పై తక్షణం స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకుంటున్నాం

## జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)**
ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు శక్తి టీం సిబ్బంది మహిళలకు శక్తి యాప్ యొక్క ప్రాముఖ్యత, ఆవశ్యకత గురించి తెలియచేస్తున్నారు. గ్రామాలు, పట్టణాల్లో, జన సమూహం ఎక్కువగా ఉండే బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్, ఆసుపత్రులు, హాస్టల్స్, తదితర ప్రధాన జంక్షన్లలో విస్తృతంగా శక్తి యాప్ డౌన్లోడ్స్, రిజిస్ట్రేషన్లు చేయించారు. పోలీస్ అధికారులు, శక్తి టీం సిబ్బంది మహిళలకు యాప్ ప్రాముఖ్యతను తెలియచేసి, యాప్ డౌన్ లోడ్ మరియు రిజిస్ట్రేషన్ ఏ విధంగా చేయాలో వివరించి, ఆపద సమయంలో ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేసి ఎలా రక్షణ పొందవచ్చునో అవగాహన కల్పించారు. ఆపద సమయంలో ఆడ, మగ, చిన్న, పెద్దా అనే వ్యత్యాసం లేకుండా ప్రతి ఒక్కరికి ఉపయోగకరమని ప్రజలకు తెలిపారు. మహిళల భద్రత, రక్షణ కోసం శక్తి యాప్‌ను తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ యాప్‌ను స్మార్ట్ ఫోన్ నందు డౌన్లోడ్ చేసుకోవాలని వారికి అవగాహన కల్పించి, యాప్ డౌన్‌లోడ్ చేయించారు. ఆపదలో ఉన్న మహిళలకు శక్తి యాప్ ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందన్నారు.





# జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పథకాలు సాధించిన క్రీడాకారిణిని అభినందించిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 18)**
డిసెంబర్ – జనవరి నెలలో ఢిల్లీలో జరిగిన 67వ జాతీయ షూటింగ్ ఛాంపియన్ షిప్‌లో 10 మీటర్ షూటింగ్ (పిస్టల్) సీనియర్, జూనియర్ మిక్సడ్ టీం విభాగలలో సిల్వర్ పతాకాలు సాధించిన కొత్తపట్నం మండలం, రంగాయపాలెం గ్రామానికి చెందిన ద్వారం ప్రణవిని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా ఖేలో ఇండియా యూనివర్సిటీ టోర్నమెంట్‌లో 4వ స్ధానంలో నిలిచినందుకు అభినందనలు తెలిపారు. గతంలో కూడా జాతీయ స్ధాయిలో పతకాలు సాధించింది. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతీయ స్ధాయిలో రెండు సిల్వర్ మెడల్‌లు సాధించడం గర్వించదగ్గ విషయమని, భవిష్యత్తులో మంచి నైపుణ్యాన్ని కనబర్చి ప్రకాశం జిల్లాకు మంచి గుర్తింపు తీసుకు రావాలని, కష్టపడి ఆడితే క్రీడల్లో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. క్రీడలతో పాటు విద్యలో రాణించాలని, చదివే కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పోటీల్లో మంచి ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ స్ధాయిలో రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్ధులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని అభిప్రాయపడ్డారు. ప్రణవి వెంట తండ్రి జాలిరెడ్డి ఉన్నారు.

# సోమేశ్వర స్వామి ఆలయంలో జన్మదిన వేడుకలు జరుపుకున్న బండ్రెడ్డి రజని





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 18)**
స్థానిక శ్రీ గంగా పార్వతి సమేత సోమేశ్వర స్వామి దేవస్థానంలో విశ్వహిందూ పరిషత్ సభ్యురాలు సమాజ సేవకురాలు అయినటువంటి బండ్రెడ్డి రజని పుట్టిన రోజు సందర్భంగా దత్తాత్రేయ గుడిలో పూజలు నిర్వహించి, సోమేశ్వర స్వామి గుడిలో అభిషేకం నిర్వహించారు. అనంతరం రజని పండితులకు పంచాంగం పుస్తకాలు అందజేసారు. అలాగే విశ్వంభరనంద స్వామి గురువు ముఖ్య అతిథిగా వచ్చి ఆశీస్సులు అందచేశారు. వేద పాఠశాల విద్యార్ధులు వేద మంత్రాలతో ఆస్వీరదించారు. ఆధ్యాత్మిక వేత్తలు కూడా శుభాకాంక్షలు తెలిపారు. వచ్చిన వారందరికీ రజని చక్కని విందు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో బాబునాగేంద్ర, సుబ్బారావు గురుస్వామి, జిల్లెలమూడి గురువు, రామకృష్ణ భక్త సమాజం బ్రహ్మచారి ప్రశాంత్, జనసేన నాయకురాలు తులసి కుమారి, మాజీ వైస్ చైర్మన్ ప్రమీలా, గిరిజ రాణి, భావనారాయణ, శివనారాయణ, నరేష్, చలపతి, గోరక్ష ప్రముఖులు, సభ్యులు పాల్గొన్నారు. అందరూ కూడా రజనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





# దోమా శివారెడ్డి గృహ ప్రవేశ మహోత్సవంలో బాపట్ల జిల్లా మాజీ సైనికులు





**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, మార్చి 18)**
మాజీ సైనికుడు దోమా శివారెడ్డి గృహ ప్రవేశ మహోత్సవంలో బాపట్ల జిల్లా మాజీ సైనికులు కర్లపాలెం మండలం దిండుపాలెం పంచాయతీలోని శ్రీరామ్ నగర్ వాస్తవ్యులు మాజీ సైనికులు దోమా శివారెడ్డి నూతన గృహ ప్రవేశ మహోత్సవంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ సైనికుల ఐక్యతను చాటుతున్నారు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, ముఖ్య సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు రుక్మదర రావు, మునిపల్లె శ్రీనివాసరావు, కరి సుబ్బారావు, కొకి ధర్మారెడ్డి, వూరిబండి సాంబశివరావు, సుబ్బా రెడ్డి, శివ కేశవరెడ్డి, సింఘా రెడ్డి, షేక్ బాజి, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com